# ప్రేమలేఖ

యెలిశెట్టి శంకర రావు

"విజయనగరంనుంచి శ్రీకాకుళం పోయే సూపర్ డీలక్స్ ఐదవ నంబరు ప్లాట్‌ఫాంపై సిద్ధముగా నున్నది" మైకులో అనౌన్సర్ గొంతు రెండుసార్లు వినిపించి వడివడిగా నడిచి బస్సులో కూర్చున్నాను కిటికి దగ్గర్నుంచి బ్రీఫ్ కేస్ అందించాడు రవివర్మ.

బస్ స్టార్ట్ య్యింది డ్రైవరు హారన్ కొడుతున్నాడు. "గుడ్‌లక్ రవీ. ఐ విష్ యూ ఫర్ విన్ సక్సెస్ ఇన్ ఫ్యూచర్" చెప్పాలనుకున్న మాటలు గొంతులోనే ఆగిపోయాయి

వెళ్తానన్నట్టు కళ్ళతోనే చెప్పాను. అతని కళ్లు తడిగా మెరిసాయి.

బస్సు నెమ్మదిగా కదిలింది.

హఠాత్తుగా జేబులోంచి ఓ ఉత్తరం తీసి నా కందించాడతను. అప్రయత్నంగా అందుకున్నాను.

ఉత్తరం నా చేతికందించి రవివర్మ వడివడిగా నడిచి వెళ్ళిపోతున్నాడు.

నా హృదయ స్పందన జోరవటం నాకు స్పష్టంగా తెలుస్తోంది. రవివెళ్తున్న వైపే తదేకంగా చూస్తుండిపోయాను. వెళ్తున్న వాడల్లా ఆగి వెనుగ్గా నావైపు చూశాడు రవి.

గాలికి చెదిరిన జుత్తు ఫాల భాగం పైన చిందర వందరగా పడుతోంది. తెల్లని పాలబుగ్గలు ఎరుపు రంగుకి తిరిగాయి. "ఇరవై ఏళ్లు" వయసున్న అతని కళ్లు పసివాడి కళ్ళలా స్వచ్ఛంగా నిర్మలంగా మెరుస్తూ క్రమంగా నాకు దూరమైపోయాయి.

చేతిలో రవివర్మ ఉత్తరం నన్ను చూసి నవ్వినట్టనిపించింది.

ఏంటిది? అతను నా కెందుకు ఉత్తరం రాసాడు? ఏం ఉండి ఉంటుంది ఉత్తరంలో? చిందర వందరగా ప్రశ్నలు క్షణకాలం నన్ను తత్తరపాటులో ముంచిన ఊహ

ప్రేమలేఖా .. ?

నా స్త్రీత్వం "ముప్పయి మూడేళ్ళ" వయసు ఒక్కసారి తుళ్ళిపడ్డాయి.



ఉత్తరం చదవమని మనసు చేస్తున్నా కొంచెం ఏదో తెలియని భయం డామినేట్ చేసింది. ఉత్తరం బేగ్‌లో పడేసి సీటుకు చేరబడి అలసటగా, అపకూపంగా కళ్లుమూసుకున్నాను.

అస్పష్టంగా నన్ను చుట్టుముట్టుకున్న గతం!

నాన్నగారు వదిలిపోయిన ఆస్తిని పొదుపుగా వాడుతూ కరుణక్కయ్యనీ, నన్నూ చాలా శ్రద్ధగా పెంచింది అమ్మ. మా ఇద్దరికీ చదువులు చెప్పించింది. కరుణక్కయ్య బి ఎస్సీ చదువుతుండగానే సుధాకరం అనే ఇంజనీరుతో అక్కయ్య పెళ్ళయిపోయింది నేను ఎమ్మే చదవటానికి యూనివర్సిటీకి వెళ్ళిపోయాను.

యూనివర్సిటీలో ఉండగానే తెలిసిన ఓ విషాద సంఘటన నా మొత్తం జీవితానే మార్చి వేసింది.

సుధాకరం బావ అక్కయ్యను తన అంతస్థుకు తగినంత కట్నం తేలేదనే సాకుతో రోజూ హింసించే వాడట. అలా హింసపెట్టి ఓ రోజు యాసిడ్ పోసి క్రూరంగా, ఘోరంగా అక్కయ్యను చంపేసాడు.

నాకు పెళ్ళి, మగవాళ్లు అంటేనే అంతరంగంలో అసహ్యంగా ముద్ర పడి మిగిలిపోయాయి.

సైకాలజీలో ఎమ్మే పూర్తిచేసి లెక్చరర్‌గా జాయినయ్యాను విశాఖపట్నంలో, మూడేళ్ళ క్రిందట విజయనగరం కాలేజీకి ట్రాన్స్‌ఫరయ్యింది.

ఫస్ట్ ఇయర్ బియ్యే స్టూడెంట్స్‌కి మొట్టమొదటసారిగా క్లాసుకు వెళ్లాను.

క్లాసు రూంలో అడుగుపెట్టగానే నాలుగు కాగితం రాకెట్లు మీద పడ్డాయి. క్లాసంతా నవ్వులు "మేడమ్" బావనా గ్రోయ్, ఎంచక్కా హీరోయిన్‌లా ఉన్నారు।" ఏవేవో కామెంట్స్ వినబడుతున్నాయి.

ఇలాంటి కామెంట్స్ వినేప్పుడు చాలా బాధగా ఉంటుంది నాకు స్టూడెంట్స్ందరూ చిన్నపిల్లల్లాగే కనిపిస్తారు నాకు.


అలవాటయిన సహనంతో "థాంక్స్ ఫర్ యువర్ కాంప్లిమెంట్స్ మైడియర్ స్టూడెంట్స్. ఐయామ్ ఉషోదయా, ఎమ్మే సైకాలజీ లెట్ మీ నో యువర్ గుడ్‌నేమ్స్" మంద్రస్థాయిలో అనేసరికి క్లాసులో అల్లరికొంచెం సద్దుమణిగింది. అందరి పేర్లూ తెలుసుకున్నాను.

అప్పుడే మొట్టమొదటసారి రవివర్మ వైపు పరిశీలనగా రెండు క్షణాలు చూసాను.

ఆ సమయంలో అంతనంబే నాకు జాలి కలిగింది.

ఎందుకంటే....?

o o o




రెండవ బహుమతి పొందిన కార్టూన్

---

మరసటి రోజు పాఠం చెప్పటం మొదలు పెట్టాను. "లెటజ్‌నో ఎబౌట్ స్కిజా ఫెర్నియాక్. స్కిజాఫ్రెనియాక్ ఈజె స్ప్లిట్ ఆర్ డివైడెడ్ పరసనాలిటీ, హూలాసెస్ కాంట్రాక్ట విత్‌హిజ్ ఎన్ విరాన్‌మెంట్, లివ్స ఇన్‌ఎన్ అన్‌రియల్ వరల్డ్ అఫ్‌హిజ్ ఓన్ మేకింగ్ ఎండ్ ఆఫెన్ ఇమేజిన్స హి ఈజ్ సమ్ ఒన్ ఎల్స...." చెప్తూ ఆగాను. ఎంతవరకూ స్టూడెంట్స నన్ను ఫాలో అవుతున్నారోతెల్సుకుందా మనిపించింది.

"ఎనీ డౌట్స్?" అందరివంకా కలియచూస్తూ అడిగాను. "ఒన్లీ ఒన్ డౌట్ మేడమ్, ఇంకా బెల్ కావటానికి ఎంత టైముందండీ?" ఎవర్లో కోణంగి ప్రశ్నించాడు. క్లాసంతా నవ్వుల్లో మునిగిపోయింది. నేను నవ్వును లోలోపలే అణుచుకుని ఎందుకో రవి వర్మ వైపు చూసాను.

అతను నవ్వటంలేదు.

నావైపే చూస్తున్నాడు కుతూహలంగా.

o o o

"ది మేలన్ కోలియాక్ హేజ్ ఫాలెన్ ఇన్‌టు ఎ ఫిక్సెడ్ కండిషన్ అఫ్ డిస్‌పాండెన్సీ హి ఆఫెన్ థింక్స్ అఫ్, ఆర్ ఎటెంప్ట్స సూసయిడ్...."

"అబ్బా!" ఎవరో స్టూడెంట్ మూలగటంతో చెప్తున్న పాఠం ఆపి ఏమయ్యిందని విసుగ్గా ప్రశ్నించాను.

"తలనొప్పి మేడం" అన్నాడో స్టూడెంట్ లేచి దిక్కుమొకంతో "ఒక సారిడన్ వేసుకుని, టీ త్రాగరా" సలహా ఇచ్చాడు ఓ సలహారావు "నా దగ్గర డబ్బుల్లేవురా" తలనొప్పబ్బాయి

చెప్పాను "మేడమ్‌ని అడుగు. తిరిగి రేపిచ్చేద్దువులే" ఉచిత సలహా చెప్పాడు సలహాల్రావు

పర్స్ తెరిచి చూశాను. చిల్లరలేదు, యాభై రూపాయలనోటు తీసి తల్లాష్పబ్బాయి కిస్తూ 'మిగతా చిల్లరతెచ్చియ్యి' అన్నాను.

"మిగతా చిల్లర రాదు మేడం ఆర్డంటుగా మా అందరికీ తలనొప్పులొచ్చేసాయి" అనిచెప్పేసి అందరూ పోలోమని లేచి వెళ్ళిపోయారు. పది నిమిషాలు పోయింతర్వాత నాకూడా ఓ టీ పంపించారు గౌరవంగా. ఒక్కడే ఆఖరు బెంచీలో కూర్చున్న రవివర్మ నావైపు చూసి తమాషాగా నవ్వాడు. నాకూడా నవ్వొచ్చింది.

○ ○ ○

పిల్లలతో ఇలాకాకూడదని సైకలాజికల్ ట్రీట్మెంట్ చేశా. "మీ అల్లరి చూసి నేనేం భయపడ్డంలేదు. జాలిపడుతున్నానంతే ఇంట్లో తల్లిదండ్రుల ఆదరణ నోచుకోని పిల్లలే బయట ఎక్కువగా అల్లరి చేస్తారు. సైకాలజీ ప్రకారం"

ఆవేళ క్లాసులో అలా చెప్పిన తర నా మాటలు వాళ్ళని ఏమైనా ఇన్‌స్పైర్ చేసాయో లేక నా మీద జాలిపడ్డారో తెలియదుగాని తర్వాత రోజుల్లో నా స్టూడెంట్స్ మోస్ట్ ఒబిడియంట్ స్టూడెంట్స్‌గా మిగిలిపోయారు.

ఒక్క రవివర్మ మాత్రం స్ప్లిట్ పర్సనాలిటీగా మిగిలిపోయాడు.

రోజూ డిపార్టుమెంటుకు వచ్చి నా దగ్గరికి వచ్చి పాఠాలు చెప్పించుకునే వాడు, చాలా శ్రమపడి అతనికి చెప్పి నోట్సు ప్రిపేర్ చేసి ఇచ్చేదాన్ని. కాలేజీ ఉన్న ప్రతిరోజూ అతను ప్రత్యేకంగా నా దగ్గరకు వచ్చి విష్ చేసి వెళ్ళేవాడు. నన్ను చూసినప్పుడల్లా అతని కళ్ళలో కలిగే వెలుగును గమనించాను.

ఒకసారి మూడ్రోజులపాటు జ్వరం తగిలి కాలేజీకి వెళ్ళక సెలవుపెట్టాను. రెండవరోజు ఇంటికి వచ్చాడు రవివర్మ. నన్నుచూసి అప్పటికప్పుడే డాక్టర్ని తీసుకొచ్చి, తర్వాత ద్రాక్ష ఏపిల్స్ పట్టుకొచ్చి చాలా హడావుడి చేశాడు, ఆవేళ చాలాసేపు నా దగ్గరే ఉన్నాడు.

ఆ రోజు అతను నా పట్ల చూపించిన ఆపాయ్యత నాకు అతన్ని సన్నిహితుణ్ణి చేసింది. ఏందుకో అప్పట్నించే అతనంటే మనసు మారుమూలల్లో అభిమానం చోటుచేసుకుంది. అప్పట్నుంచి తరచుగా ఇంటికి వస్తుండేవాడు రవి.

ఒకరోజు చీకటిపడ్డాక వచ్చాడు రవి. మోచేతిమీద గాయముంది, నా కాశ్చర్యం కలిగించిన విషయమేమిటంటే.. దారిలో ఉన్న ఆసుపత్రులన్నీ వదిలేసి అతను సరాసరి నా దగ్గరకు రావటం,

మౌనంగా అతని గాయానికి ఫస్టెయిడ్ చేశాను.

అప్పుడు ఆ క్షణంలో అతని కళ్ళలో కదలాడిన కృతజ్ఞతా పూర్వకమైన మౌనరాగానికి భాష్యం చెప్పటానికి నా చదువు సందిగ్ధంలో పడింది.

మూడు సంవత్సరాలు గడిచిపోయాయి.

నిన్నటితో ఫైనలియర్ పరీక్షలు కూడా పూర్తయ్యాయి. కాలేజీ వదిలి పెట్టేముందు స్టూడెంట్సందరితో పాటు రవి కూడా నా ఆటోగ్రాఫ్ తీసుకున్నాడు. నెహ్రూ వ్రాసిన డిస్కవరీ ఆఫ్ ఇండియా పుస్తకం కొని రవికి ప్రెజెంట్ చేశాను

ప్రయాణానికి సిద్ధమయి నాకు తెలియకుండానే చాలాసేపు రవికోసం ఎదురు చూశాను నేను మెట్లు దిగుతుంటే వచ్చాడు రవి. నన్ను చూసి మందహాసం చేశాడు. ఆ నవ్వులో జీవంలేదు. అతని కళ్ళలో వెలుగులేదు నా బ్రీఫ్‌కేసును చేతిలోకి తీసుకుని నిర్విరామంగా నడవటం ప్రారంభించాడు. నేను అతన్ననుసరించాను

పది నిముషాల్లో బస్టాండ్ చేరుకున్నాం.

o o o

ఆలోచనల్లో ఉండగానే బస్సు శ్రీకాకుళం చేరుకుంది. వడివడిగా ఇంటికి చేరుకుని అమ్మని పలకరించి నా గదిలోకి నడిచాను.

సోఫాలో చేరబడి రవివర్మ ఉత్తరం విప్పుతుంటే ఎందుకో చేతులు వణికాయి. అదురుతున్న హృదయాన్ని స్వాధీనంలోకి తెచ్చుకుని చదవడం మొదలు పెట్టాను.

"మేడమ్!"


దయచేసి ఈ ఉత్తరాన్ని పూర్తిగా చదవండి, మూడు సంవత్సరాల నా ఆలోచన, తపన అక్షర రూపం పొందిన ఈ ఉత్తరంగా మారాయి.

మేడమ్ నా జీవితం చీకటిగా బ్రతుకంతా నిరాశగా నిస్పృహా, ఆ పరిధిలో పదిహేడేళ్లు గడిపేను.

మేడమ్ ఆ రోజు నాకు బాగా గుర్తు.

అప్పటికి నేను బి. ఏ లో చేరి పదిరోజులవుతుంది. నేను రాత్రులు ఒక రంపపు మిల్లులో పనిచేసి పగలు కాలేజీకి వస్తూండడంతో నాకు బాగా అలసటగా అనిపించేది. అసలు కాలేజీలో చేరి తప్పు పని చేసేనేమోనని పించేది. ఎలాగూ నేను అందరితోను కలిసి మెలిసి ఉత్సాహంగా చదివి మంచి భవిష్యత్తుకి పునాదులు వేసుకోలేను. ఇలాంటి వికృత వ్యవస్థలో నాలాంటి వాడికి మంచి భవిష్యత్తు ఏదురవుతుందనుకోవటం దురాశ ముందు జీవితం అందంగా లేనప్పుడు మనిషిగా పుట్టినందుకు యెలాగో ఒకలా బ్రతకడానికి అలవాటు పడిపోవాలి. అందుకే భవిష్యత్తు కోసం పోరాటం ఆపేసి నేను గడుపుతున్న జీవితంలో రాజీ పడిపోవాలని కారుచీకట్లు ముసిరిన నా మనస్సు ఆలోచిస్తుండగా....

నా చీకటి బ్రతుకులోకి ఓ వెన్నెల కిరణం తొంగి చూసింది. ఆ కిరణం పేరు ఉషోదయ ! !




మూడవ బహుమతి పొందిన కార్టూను

ఓ శ్వేత వెలుగు కాంతి కిరణానికి పాలరాతి శిల్పాకృతినిచ్చి శ్వేతాకు పచ్చ చీర చుట్టి - కళ్ళలో కరుణ, పెదాలపై దరహాసం, చూపుల్లో ఆప్యాయత నింపుకున్న కదిలే కలహంస - పొడ వాటి జడ జఘనాలపై అందంగా నడయాడుతుంటే- కదిలే జీవనది- మానవాతీతమైన దేవకన్యక- ఆ దేవకన్య కనుల కరుణామృత ధారల్లో తడిసి పునీతుడైన మనిషి, పుణ్యం గురించి తప్ప పాపం గురించి యోచించలేడు. ఆమె ప్రేమామృత వాహినిలు జడుడు కూడా ఉత్తేజితుడౌతాడు. ఆ దేవిని సందర్శిస్తే లోకంలో ద్వేషాలు, వైషమ్యాలు ఉండవు- అనురాగాలు, అభిమానాలు, ఆప్యాయతలు మానవత్వపు మహోన్నత శిఖరాలపైన నడయాడుతూ, లోకమంతా నిండిపోతాయి.

మేడమ్, ఆ దేవకన్యని నేను చూసాను. క్షణకాలం పాటు ఆమె నావైపు చూసిన చూపు - ఒక్క స్ప్లిట్ సెకండ్- నా జీవితాన్ని - నా ఆలోచనల్లో చీకట్ని మార్చిన ఆ క్షణం - మీ కళ్ళు జాలిగా ఆప్యాయంగా నాపై ప్రసరించిన ఆ క్షణం- నా తల్లి తండ్రుల మూడు నిముషాల ఆవేశానికి ఫలితంగా నా తల్లి చీకటి కడుపులో నవ మాసాలు నిశ్చింతగా నిద్రపోయిన నేను - ఈ పదిహేడేళ్ల జీవితానుభవంలోనూ జన్మ జన్మలకూ సరిపోయేటంత చేదు అనుభవాల్ని మోసి అలసిపోయి, నిరాశగా అమ్మకడుపులో నిద్ర తర్వాత.... వెంటనే అంతిమ నిద్రకు యెందుకు ఉపక్రమించలేదా ? అని నన్ను నిత్యం వేసుకునే ప్రశ్నను మరిపించింది,

మేడమ్! ఆ రోజు నా ఆలోచనల్లో నిజంగా ఉన్న మిమ్మల్ని తలచుకుంటూ చేతికి గాయం చేసుకున్నాను, ఆ గాయం

కట్టుబడుతూ ఆందోళనగా ఆప్యాయంగా నా వైపు చూసిన మీ కళ్లను చూసి. నాకు పదేళ్ల వయసులో నన్ను సంరక్షించవలసిన ఆయా, నేను ఆటలాడుతూ పడిపోయి అగాయాన్ని తనకి చూపిస్తే నన్ను ఛీత్కారం చేసి చెంపదెబ్బకొట్టిన రూపు గుర్తొచ్చి ఆవిడ యెక్కడున్నా వెతికి తెచ్చి స్త్రీత్వం ఉషోదయా నిడమ్‌లా సంతరించుకోవటానికి తపస్సు చెయ్యి అని అరిచి చెప్పాలనిపించింది.

మేడమ్, రాగపూరితమైన దృక్కులతో కలియజూస్తూ డయాస్‌పైన నిలబడి పాఠం చెప్తున్నపుడు అందంగా కదులుతున్న మీ పెదవులు చూస్తుంటే ఒక దేవత నా ముందు ప్రత్యక్షమయి "ఏం కావాలో కోరుకో". అని అడుగుతున్నట్టుండేది.

మేడమ్, నేను "కవి"ని కాను, కానీ ఒక్కసారి కవినై అనురాగానికి ప్రతీకలా నిర్మలంగా కనిపించే మీ సౌందర్యపు ప్రతి అణువును వర్ణిస్తూ కావ్యాలు వ్రాయాలని ఉంది.

"దిగిరాను దిగిరాను దివినుంచి భువికి" అని నీలాకాశంలో నిల్చి మీరు నీలికళ్లతో నవ్వుతుంటే, భువిపైన నిల్చిన నేను చిత్రకారుణ్ణై నా కందనంత ఎత్తులో అపూర్వంగా మెరిసే తారకను యదాతథంగా చిత్రించి ఆ చిత్తరువును భద్రపరుచుకోవాలని ఉంది. నాగుండె నెత్తురును మీపాదాలకు పారాణిగా పూసి మీ కళ్లలో నును పిగ్గుతో కలపిన వెలుగు వెన్నెలకు మెరుగులు పెడుతుంటే ఆ అపూర్వ క్షణాన్ని జన్మ జన్మలకూ ఎదలోపల పదిలంగా దాచుకోవాలని ఉంది.

మేడమ్, నేనెమైనా తప్పుగా వ్రాస్తున్నానా? మిమ్మల్ని చూడకపోతే పిచ్చిగా అనిపించిన రోజులు. ఒకసారి సెలవులకు మీరు శ్రీకాకుళం వెళ్ళిపోతే లోకమంతా చీకటిగా, నిస్తేజంగా కనిపించి ఆ నిరాశను తట్టుకోలేక నేను కూడా మరుసటిరోజు వచ్చేసి. సరాసరి మీ ఇంటికి వచ్చే ధైర్యం లేక నా దేవతకి కొంచెం దూరంలో చీకట్లో చర్చి మెట్లపైన కూర్చుని. నీరవ నిశ్శబ్ద నిశీథిలో నాపై కురిసిన మంచు బిందువులు నా దేవత కరుణామృత దారల్లా నా మనస్సుని పులకింపజేస్తే. పునీతుణ్ణయి. ఆ పవిత్ర తొలిసంధ్య వెలుగులో నా దేవతని సందర్శించిన క్షణం.

ఇవేవీ నేను స్కిజోఫ్రెనియాక్‌నేమో, నన్ను నా చుట్టూ ఉన్న పరిస్థితి మర్చిపోయి, ఎక్కడో ఊహాలోకాల్లో విహరిస్తూ నా చుట్టూ ఓ రంగుల కలల ప్రపంచాన్ని నిర్మించుకుంటున్న మానసిక వ్యాధి గ్రస్తుణ్ణేమో నన్న ఆలోచన నాకు ఎప్పుడూ రాలేదు.


మేడమ్, నన్ను అర్థం చేసుకోవ

టానికి_ అర్థం కాకపోతే క్షమించటానికి ప్రయత్నిస్తారు కదూ.

మేడమ్, మీకు గుర్తుందా, మీ పుట్టిన రోజునాడు నేను మీ ఇంటికి వచ్చాను - మీరు స్వీటు నా నోటికందించినపుడు- మూడు క్షణాల ఆవేశానికి లొంగిపోయి తర్వాత సంఘానికి భయపడి అనాథ శరణాలయంలో నా చీకటి బ్రతుక్కి నాంది పలికించిన అమ్మ గుర్తొస్తుంది. ఏడుపొస్తుంది.

మనసులో మౌనంగా కదలాడిన విషాదపు తెరల్లో మునిగిపోయి నన్ను నేనే ఓదార్చుకున్నాను.

మేడమ్, మీరు నా జీవితంలోకి రాగలిగితే పేదవాణ్ణయిన నేను మీకేమీ ఇవ్వలేను. నా హృదయాన్ని తెచ్చి గులాబీ శయ్యపైన మిమ్మల్ని శయనింపజేసి అనురాగాభిషేకం చేస్తాను.



"డార్లింగ్ డార్లింగ్" చిత్ర శతదినోత్సవం సందర్భంగా ఆ చిత్ర దర్శకుడు శ్రీ భాగ్యరాజ్‌కు విజయవాడ హోటల్ సుహాష్‌లో సన్మానం జరిగిన సందర్భంగా అభినందిస్తూ, ఆయన శ్రీమతి ప్రవీణకు నవయుగ ఫిలింస్ తరపున మెమొంటో అందిస్తున్న శ్రీ ప్రభాస్

## లంఘనం

ప్రపంచం
కలుషులన్నీ మూసినప్పుడు
జీవితప్పిల్లి
పులిగా మారి
పుడమి పునాదులను
కదిలిస్తుంది—
వ్యవస్థ రొమ్ముమీద
రోషంతో పంజా విసురుతుంది—
ముసలి శావన దేశమా
తస్మాత్ జాగ్రత—

**శైలకుమార్**

పీడమ్! మీరు నన్ను ప్రేమించ గలిగితే....

"నాకు మీ అనురాగంతో పాటు "మదర్లీ ఎఫెక్షన్" కూడా కావాలి" మీ అనురాగ వాహినిలో తడిసిపోయి మీ ఒడిలో సేదదీరి చీకట్లు పారద్రోలి నా బ్రతుకులో వెలుగును నింపుకోవా లనుకునే స్వార్థ జీవిని. నన్ను క్షమించ గలరు కదూ. ఇదంతా మీతో స్వయంగా చెప్పుకోలేని అసమర్థుణ్ణి, దురదృష్ట వంతుణ్ణి.

క్షమించటానికైనా ప్రేమించటానికైనా మీ స్వచ్ఛమైన అనురాగపూరిత నీలికళ్లు నన్ను మళ్లీ ఒకసారి చూస్తా యని జీవితాంతం ఎదురు చూస్తూ - ఉంటాను.

రవివర్మ.


○ ○ ○

తెల్లవారు తుండగా ఉత్తరం చదవటం పూర్తిచేశాను. హృదయం బరువెక్కింది.

"నాకు మీ ప్రేమతో పాటు మదర్లీ ఎఫెక్షన్ కూడా కావాలి!" ఈడీపెన్ కాంప్లెక్స్‌తో బాధపడుతున్న రవివర్మ మాటలు చెవుల్లో గింగురు మంటు న్నాయి. అప్రయత్నంగా నా కళ్ళలో నీళ్లు తిరిగాయి. "ఇల్లలో మానసికంగా సన్నిహితంగా ఉండే కొడుకులు — తల్లిప్రేమకు నోచుకోనివాళ్లు ఈడీపెన్ కాంప్లెక్స్‌తో బాధపడుతుండారు. ఈ కాంప్లెక్స్‌తో బాధపడే వాళ్ళకి తల్లి పట్ల అనురాగం ఎంత బలంగా ఉంటుందంటే ఒక దశలో వాళ్లు తండ్రిని చంపేసి తల్లిని పెళ్ళి చేసుకోవాలనుకుంటారు" అంటాడు ఫ్రాయిడ్

---

మొదటి కానిబల్: నిన్ననువు తీసుకొచ్చిన పెద్దమనిషి ఎవరో గాని అతను నాకేం నచ్చలేదు.
రెండో కానిబల్: అయితే పోనీ ఇవాళ శాఖాహారమే తిను.




తల్లిప్రేమకు నోచుకోని రవివర్మలో ఈ సంఘర్షణ యెంతబలంగా ఉందో జరిగిన సంఘటనలను బట్టి అతనిలో నాసాన్నిహిత్యాన్ని బట్టి నేను ఊహించుకోగలను. నా మనసులో ఏదో యెగోస. రవివర్మపై నాకు జాలి కలిగింది. యెవర్నీ పెళ్ళి చేసుకోకుండా ఉండాలనుకున్న నేను రవివర్మను పెళ్ళి చేసుకుంటే అతనికి అందమైన భవిష్యత్తు ఇచ్చినదాన్నవుతాను. రవివర్మ ఈజ్ ఎ లవ్ సీకింగ్ సైకో. అతనికి ప్రేమ కావాలి. ప్రేమ రాహిత్యంలో జీవితాన్ని గడిపితే అతను జీవితంలో ఏం కోల్పోతాడో ఓ సైకాలజిస్టుగా నేను ఊహించుకోగలను.

రవివర్మకు నా అవసరం ఉంది. అతనిలోని ఘర్షణని అర్థం చేసుకుని అతని మానసిక భౌతిక అవసరాల్ని తీర్చటానికి మరెవరూ ముందుకురారు యెందుకంటే .. ?

అతను చెవిటివాడు! మూగవాడు కూడా! చీకటిని చీల్చి, తూరుపు దిక్కు అరుణ కాంతుల్ని వెదజల్లుతోంది రవివర్మ చీకటి జీవితంలో వెలుగుల్ని నింపటానికి నేను లేచాను. ❋

---

❋ బార్‌లో భోజనం వడ్డించే ఆ సర్వర్ మీద మండి పడ్డాడు కాంతారావు.

"ఏమిటి ఇలాంటి పాడుగుడ్లు పెట్టావిక్కడ ?"

"గుడ్లు పెట్టేది నేను కాదండీ, నేను ప్లేట్ పెట్టాను, అంతే."

---